


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం । 3 । మే । 2024 । పేజీలు : 10




## పల్లె పల్లెకు పాకిన
# ఐపీఎల్ బెట్టింగ్
### లక్షల్లో నడుస్తున్న దందా
### కరువైన నిఘా వ్యవస్థ



భూపాలపల్లి రూరల్ మే 2 మేజర్ న్యూస్ సూర్య: అసలే వేసవి కాలం పరీక్షలు పూర్తిచేసుకుని ఇంట్లో సేద తీరుతున్న కాలేజ్ కుర్రాళ్లకు ఐపీఎల్ క్రేజ్ అంటే అంత ఇంత కాదు అనేకమంది యువత ఉద్యోగులు లేక ఇంట్లో కూర్చుంటున్న తరుణంలో ఇలాంటి వారికి టార్గెట్ చేస్తున్న ఐపీఎల్ బెట్టింగ్ మాయగాళ్లు. తక్కువ సమయంలో తక్కువ పెట్టుబడితో మిగతా 2లో..



# నాడి పట్టుడెట్ల!

### అభ్యర్థుల్లో క్రాస్ టెన్షన్
### పార్లమెంట్ ఎన్నికలలో భిన్నంగా ఓటర్ల ఆలోచనా సరళి
### కూడికలు తీసివేతల్లో పార్టీల అభ్యర్థులు

హనమకొండ సూర్య ప్రతినిధి, మే 01, మేజర్ న్యూస్ : అభ్యర్థుల్లో క్రాస్ టెన్షన్ పట్టుకుంది. శాసన సభ నుంచి లోక్ సభ ఎన్నికలకు వచ్చే సరికి ఓటర్ల నాడి మారు తోంది. లోక్ సభ ఎన్నికల్లో ఓటర్ల తీర్పు ఎలా ఇవ్వ నున్నారనే విషయమై ఆయా పార్టీలు ఇప్పటికే రకరకాల విశ్లేషణలు చేసు కుంటున్నాయి. శాసన సభ నుంచి లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజు వరకు పరిణామాలు ఏ విధంగా మారతా యోనని నేతలు అంచనాలు వేస్తున్నారు. కొన్ని వర్గాల ఓట్లు అసెంబ్లీ ఎన్నికల్లో వేసిన పార్టీకే పార్లమెంట్ ఎన్నికల్లో పడతాయన్న గ్యారంటీ లేకుండా పోయిందనే వ్యాఖ్యలు ఆ యా పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. దీంతో క్రాస్ ఓటింగ్ మిగతా 2లో..

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

**కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్**
**లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో**
**వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన**
**సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్**

వరంగల్ సూర్య ప్రతినిధి ,మే 2 , మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన మిగతా 2లో..



# ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్

### 9 వరకు నామినేషన్ల స్వీకరణ
### ఈనెల 27న పోలింగ్ నిర్వహణ
### జూన్ 5న ఫలితాలు

2లో..

# నాడి పట్టుడెట్ల !

మొదటి పేజీ తరువాయి..

విషయమై ఆయా పార్టీలు, అభ్యర్థులు బయ టకు చెప్పని టెన్షన్ పడు తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో బూత్‌ల వారీగా ఆయా పార్టీ లకు వచ్చిన ఓట్లు ఆయా గ్రామాల వారీగా తీసుకొని పార్టీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ముఖ్యంగా యువత, మహిళలు, రైతులు ఏమేమి అశిస్తున్నారనే వివరా లను సేకరిస్తున్నారు. అభివృద్ధి పథకాలు, ఇతర అంశాలతో పాటు ఓటర్ల భావోద్వేగాలను సైతం పరిగణనలోకి తీసుకొని ఆయా పార్టీ ముఖ్య నేతలు లెక్కలు వేసుకుంటు ఆరా తీస్తున్నారు. ప్రత్యర్థి లోపాల పై విమర్శలు గుప్పించడంతో పాటు తామేం చేయగలమో చెప్పేందుకు ముదింపు చేస్తున్నారు. శాసన సభ ఎన్నికలతో పోలిస్తే లోక్ సభ ఎన్నికల్లో ఓటర్ల ఆలోచన సరళి చాలా బిన్నంగా ఉండనుంది. దీంతో క్రాస్ ఓటింగ్ విషయమై ఆయా అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతుంది. దీంతో క్రాస్ ఓటింగ్ విషయమై ఆయా పార్టీ ముఖ్య నేతలు పార్లమెం ట్ ఓటింగ్ విషయానికి వస్తే కొన్ని వర్గాలు అసెంబ్లీ ఎన్నికల్లో వేసిన పార్టీ కి కాకుండా మరో పార్టీకి వేయాలనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్న తీరును క్షేత స్థాయిలో ఆయా పార్టీల అభ్యర్థులు, శ్రేణులు తెలుసుకుని తమ వైపు తిప్పుకునేందుకు ముఖ్య నేతలను రంగంలోకి దించినట్లు ప్రచారం జరుగుతుంది. పోలింగ్ సమయానికి పరిణామాలు ఏ విధంగా మారతాయో అంచనాలు వేసు కుంటూ కూడికలు, తీసి వేతలు వేస్తున్నారు. ఏ వర్గాల ఓట్లు క్రాస్ అవుతాయో రోజు రోజు కు పార్టీ ముఖ్య నేతలు లెక్కలు వేసుకుంట అధిష్టానానికి చేర వేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. విలక్ష ణ తీర్పు ను ఇవ్వడంలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థా నాల పరిధిలోని ఓటర్లు ప్రత్యేకత ను కలిగి ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉమ్మడి జిల్లా ప్రజలు ప్రత్యేకమైన తీర్పును ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ విషయంలో ప్రభావితం చేసే అంశాలు వేరుగా ఉండడంతో ఓట్లర్లు ఎటు వైపు మొగ్గు చూపుతారోననే లెక్కలను ఆయా పార్టీ నేతలు వేసుకుంటున్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్

హనమకొండ సూర్య ప్రతినిధి, మే 02, మేజర్ న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 9వ వరకు నామినే షన్లు స్వీకరించనున్నారు. మే 13 వరకు నామినేషన్ల ఉప సంహరణ కు గడువు ఇచ్చారు. ఈ నెల27న పోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జూన్ 5న ఓట్లు లెక్కిం చనున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. దీంతో ఆయన ఎమ్మెల్సీగా పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నిక కు నోటిఫికేషన్ జారీ చేసింది. కాగా నియోజకవర్గ పరిధిలో 4లక్షల 61 వేల 806 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నల్గొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్గొండ కలెక్టర్ లో నామినేషన్లు అందచేయాల్సి ఉంటుంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న ను ప్రకటించింది.

# పల్లె పల్లెకు పాకిన ఐపీఎల్ బెట్టింగ్

మొదటి పేజీ తరువాయి..

లక్షల్లో డబ్బులు సంపాదించుకోవచ్చని చాలామంది ఐపిఎల్ క్రికెట్ లక్షల రూపాయలు ధారపోస్తున్నారు. ఐపీఎల్ వచ్చిందంటే చాలు కొంతమంది యువత బెట్టింగ్లో మునిగిపోతున్నారు ఎంతలా అంటే స్థిరాస్తులను సైతం తాకట్టు పెట్టే అంతలా నీలం అవుతున్నారు. పలు రాష్ట్రాల్లో మొదలైన ఈ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్లు ఇప్పుడు పల్లె పల్లెకు పాకి పచ్చని పల్లెల్లో సైతం చిచ్చు పెడుతుంది. బెట్టింగ్లు నిషేధం ఉన్నప్పటికీ నిందితులు వివిధ మార్గాల్లో దందాను నడిపిస్తున్నారు. సామాజిక మధ్యమాల ద్వారా ఆకర్షణ చూసి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న ఈ దందా ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేస్తుంది.డబ్బులు వస్తుందని ఆశతో అప్పు తెచ్చి మరి బెట్టింగ్లకు కాచి నష్టపోతున్నారు. వేళలో బెట్టింగులు కాస్తారు ఒక్కసారి వస్తుంది రెండోసారి కూడా వస్తుంది ఇందులో ఆశ మొదలవుతుంది పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాస్తారు ఒక్కసారిగా వచ్చిన సొమ్ము అదనపు వడ్డీతో సహా మొత్తం పోతుంది.

### పల్లె పల్లెకు పాకిన ఐపీఎల్ బెట్టింగ్

వివిధ నగరాల్లో నడుస్తున్న ఈ ఐపీఎల్ బెట్టింగ్ ఇప్పుడు పల్లె పల్లెకు పాకడంతో పల్లెల్లో ఎటు చూసిన ఐపీఎల్ బెట్టింగ్ నడుస్తుందని విశ్వసనీయ సమాచారం. జిల్లాలోని భూపాలపల్లి మండల కేంద్రం మహాదేవపూర్, కాటారం,రేగొండ తో పాటు పలు మండలాల్లో ఈ ఐపిఎల్ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. అయినప్పటికీ ఇలాంటి వాటిపై నిఘా వ్యవస్థ విఫలం



అయిందని చెప్పగానే చెప్పుకోవచ్చు. ఓవైపు పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని విధాలుగా డ్యూటీ నిర్వహిస్తూ, జిల్లాకు ఆనుకొని ఉన్న మహారాష్ట్ర రాష్ట్రం నుండి విచ్చలవిడిగా గంజాయి సరఫరా కట్టుడి చేసేందుకు పోలీసుల విశ్వ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మరోవైపు ఈ ఐపిఎల్ ఫీవర్ తలనొప్పిగా మారింది. పల్లె వాసులు ప్రత్యేకించి యువత ఐపీఎల్ బెట్టింగ్ కి ఎంతగానో ఆకర్షతులై ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ కాస్తున్నారు. జిల్లాలో జోరుగా బహిరంగంగా ఐపిఎల్ బెట్టింగులు నడుస్తున్నప్పటికీ సంబంధించిన అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వివరిస్తుండడంతో ఐపీఎల్ బెట్టింగ్ మూడు పూలు ఆరు కాయలుగా విరజల్లుతుంది. మారుమూల ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలా పాలు, నకిలీ దంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టిని ఏర్పాటు చేసి ఐపిఎల్ బెట్టింగులు, గంజాయి స్మగ్లింగ్ తదితర అంశాలపై నిఘాను తీవ్రతరం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం



మహబూబాబాద్ ప్రతినిధి,మే 02, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఎంపీ క్యాంపు కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్రావు, సత్యవతి రాథోడ్, పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రోడ్ షో విజయవంతమైందని, ప్రజలు బ్రహ్మ రథం పట్టారని, మహబూబాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని నిన్నటి కేసీఆర్ సభ ఒక మంచి ఉదాహరణ అని అన్నారు. మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి బహిరంగ సభ వెలవెల పోగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సభ కు అశేష జనాదరణ లభించిందని రోడ్ షో కు వస్తున్న ఆదరణను చూసే కుట్రపన్ని 48 గంటల పాటు రోడ్ షో పై నిషేధం విధించారని విమర్శించారు. కార్యకర్తలంతా ఇంతకు రెట్టింపుగా పనిచేసి మహబూబాబాద్ పార్లమెంట్ భారాసా అభ్యర్థి కవిత గెలుపుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, రాష్ట్ర నాయకులు భరత్ కుమార్ రెడ్డి, కుడితి మహేందర్ రెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి, పరకాల శ్రీనివాస్ రెడ్డి, తెల్ల శ్రీనివాస్, ముత్యం వెంకన్న గౌడ్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

మొదటి పేజీ తరువాయి..

ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, వరంగల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య, సాధారణ పరిశీల కులు బండారి స్వాగత్ రణవీర్ చంద్, సిపి అంబర్ కిషోర్ ఝా, పోలీస్ పరిశీలకులు నవీన్ సైని, వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్, ధీరజ్ సింఘా,డి ఆర్ ఓ శ్రీనివాస్, డిసిపి అబ్దుల్ బారీ లతో కలిసి పాల్గొన్నారు. ₹సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు.సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ₹వరంగల్ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 65 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాల తో పాటు వేసవి దృష్ట్యా నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఈసీ ఐ నుండి స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్ల కు ఎఫ్ ఎల్ సి నిర్వహిస్తున్నట్లు, పూర్తి కాగానే రాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయిస్తామన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ మాట్లాడుతూ, వరంగల్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పన పూర్తయిందని,అన్ని ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న



వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్ పరిశీలకులు నవీన్ సైని మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పర్యవేక్షిస్తున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనంగా బలగాలను ఏర్పాటు చేసి పోలింగ్ సులువుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎస్ ఎస్ టి బృందాలు నిత్యం చురుకుగా పనిచేస్తున్నాయని , డబ్బు మద్యం రవాణా ను అరికట్టే తీరు సంతృప్తిగా ఉందన్నారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్. అభ్యర్థి సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూర్ మే 2 మేజర్ న్యూస్ (సూర్య) : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలం పరిధిలోని నాంచారిమోడూర్ గుడిబండ తండా గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని పార్టీ నేతలను వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కార్యకర్తలను కోరినారు. తెలంగాణ సమస్యలపై వరంగల్ పార్లమెంట్ అభివృద్ధిపై సమగ్రంగా మాట్లాడి నిధులను తెప్పించి, వరంగల్ ను అన్ని విధాల అభివృద్ధి చేసే అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో, బి.ఆర్.ఎస్. అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ పార్టీ ఓట్లను అడుగుతారని మళ్లీ మోస పోకూడదని దయాకర్ రావు, కార్యకర్తలను కోరినారు.. దయాకర్ రావు వెంట తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు తొర్రూర్ జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మరియు పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## హస్తంగుర్తుతో ఆపన్నహస్తంగా మారిన కాంగ్రెస్

### ఎదల్లయాదవ రెడ్డి

### నాయకులంతాఒక్కటైహోరెత్తిస్తున్న ప్రచారజోరు



నెల్లికుదురు మే 2 మేజర్ న్యూస్(సూర్య) ప్రజలందరికీఆపన్న హస్తంగా కాంగ్రెస్ నిలుస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలోరానున్న పార్లమెంట్ ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థిపోరికబలరాం నాయక్ నిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరంవారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన మంత్రిగారాహుల్ గాంధీ గెలిచిన వెంటనే ఉపాధి హామీ కూలీలరోజువారి కూలి 400రూపాయలు వచ్చేలా చూస్తామనిఅన్నారు.ఈ దేశంలోప్రజాస్వామ్యం రాజ్యాంగ హక్కులుకాపాడుకోవాలంటే కాంగ్రెస్ గెలవాలనిఅన్నారు.కొత్తపల్లిలో ఇంటింటికి తిరుగుతూహస్తం గుర్తుకు ఓటు వేసిఅత్యధిక మెజారిటీతోకాంగ్రెస్ పార్టీనిగెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షులు డేగల వెంకన్న,ఎంపిటిసి వెల్ది గోవర్ధన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులుతూల్లనరేందర్,రాష్ట్ర ఎస్సీ సెల్జాయింట్ కన్వీనర్ ప్రణయ్,తూళ్ళ రామ్మూర్తి,గడ్డమీదివేణు,విజేందర్,వెంకన్న,యాకయ్య, రవి, శ్రీధర్, మదు, పిట్టలయాకయ్య,పూసఅంజయ్యతదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బిజెపి పార్టీ ప్రచారం

ఖానాపూర్ మే 02, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని అయోధ్య నగర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా 91వ బూత్ అధ్యక్షులు గోలి అరవింద్ రెడ్డి కో ఆర్డినేటర్ శ్రీరామోజు సతీష్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ, ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి బూడిద ముకేశ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ బుడిగ తిరుపతి, మద్దోజు చందు, నీలారపు వరుణ్, భరత్ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 91వ బూత్ లోని అయోధ్య నగర్ లో ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్ అతికించి, గౌడ కులస్థులు మరియు ఉపాధి హామీ కూలీలను కలిసి ఉచిత రేషన్, ఉచిత కరోనా వ్యాక్సిన్ ఉపాధి హామీ కూలీలకు 300రూపాయలు అందిస్తున్న మోడీ ని మరోసారి ప్రధాని ని చేయాలనీ.మోడీ ప్రతినిధి గా మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆజ్మీరా సీతారామ్ నాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగినది.





కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూర్16 వ వార్డులో

## ఇంటింటి ప్రచారం

తొర్రూర్ మే 2 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ విద్యాల మాధవి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాటిలోని ఇంటింటి ప్రచారం నిర్వహించినారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోరుతూ వార్డులోని ప్రతి ఇంటి గడపగడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించగలరని ప్రజలను కోరుతున్నారు. బిజ్జాల. మాధవి అనిల్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కంటే 16 వార్డులో డాక్టర్ కడియం కావ్య కు అత్యధిక మెజారిటీ తీసుకొస్తామని అన్నారు. ప్రచారంలో మాధవి అనిల్ కుమార్ తో పాటు బసవబోయిన .వినోద్ ,బొమ్మర బోయిన .వెంకన్న, మూల. శ్రీనివాస్ ,నాగయ్య గొల్లపల్లి సత్తయ్య పెద్దపల్లి. సురేష్ ,యూత్ నాయకులు రాజేష్ అభిషేక్ రాజు మహిళా నాయకురాలులు. గుర్రాల. యశోద, గరుకు. అయిలమ్మ ,కాటం, పిచ్చమ్మ ,బసవపోయిన. అంజమ్మ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొరూర్ పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్న పట్టణ ప్రజలు ప్రచారంలో

ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



తొర్రూర్ మే 2 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ పట్టణ పరిధిలోని 11 ,12 మున్సిపాలిటీ వార్డులలో డాక్టర్ కడియం కావ్య గెలుపుకై ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నియోజకవర్గ ఇన్చార్జ్. ఝాన్సీ రాజేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ .కడియం. కావ్య. కు అత్యధిక మెజారిటీ తొరూర్ పట్టణం నుండి నాయకులను కార్యకర్తలను కోరిన ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో అగ్ర భాగాన నిలుపు తామని, కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటామని డాక్టర్ కడియం కావ్య అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చేయడమే ముందున్న కర్తవ్యం అని అన్నారు. .కార్యక్రమంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి, వెంట సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్. మంగళపల్లి .రామచంద్రయ్య, వైస్ చైర్మన్ . జినుగు.సురేందర్ రెడ్డి పట్టణ. అధ్యక్షులు. సోమ .రాజశేఖర్, మాజీ సర్పంచ్. సోమయ్య, పల్వాల్ సోమయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బస్సుయాత్ర విజయవంతం

### నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



ఖానాపూర్ మే 02, సూర్య న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామంలోని ఈదుల చెరువు వద్ద బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత మరియు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ హామీల మీద ప్రజలు పూర్తి విశ్వాసం కోల్పోయారు.ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు.గతంలో జరిగిన పొరపా టును ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ జరగనీయమని స్వచ్ఛందంగా ప్రజలు తెలియజేస్తున్నారన్నారు. గతంలో మేము మోసపోయామని, కేసిఆర్ ఉంటేనే బాగుండు అని బుధరావుపేట చెరువు ఎప్పుడు ఎండిపోలేదు అని. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ వల్ల ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అయిన ఆడబిడ్డను మంచి మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు దీమా వ్యక్తం చేశారు.కేవలం ఓట్ల కోసమే మోసపూరిత హామీలను ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో కేసీఆర్ గ ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా కనీసం ప్రజలకు ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఉండటం సిగ్గుచేటు అని తెలిపారు.ఈరోజు రైతు బంధునే ఇవ్వని కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ ఎలా చేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలిసి కాసేపు పని చేసిన అనంతరం కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది.పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ వచ్చినట్లయితే పార్లమెంటులో మాలోత్ కవిత ప్రశ్నించే గొంతుక అవుతారు.కాబట్టి కారు గుర్తుకు ఓటేయండి.. అభివృద్ధికి మళ్లీ అవకాశం ఇవ్వండి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ బి.ఆర్.ఎస్ పార్టీ

## మాజీ వార్డ్ మెంబర్ కాంగ్రెస్‌లో చేరిక

### పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన

తొర్రూర్ మే 2 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర వాస్తవ్యులు బి.ఆర్.ఎస్ .పార్టీ మాజీ వార్డ్ నెంబర్ మంగళపల్లి (రాయిశెట్టి) యాకయ్య, కృష్ణమూర్తి బి.ఆర్.ఎస్ .పార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గ ఇంన్చార్జ హనుమాండ్ల. ఝాన్సీ రాజేందర్రెడ్డి ,ఆధ్వర్యంలో తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.. వీరికి ఇంచార్జ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తొర్రూర్ మాజీ సర్పంచ్ .పెదగాని. .సోమయ్య,, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. హమ్య నాయక్,, తొర్రూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు. .సోమ.. రాజ శేఖర్, .గంజి ..ప్రసాద్ రెడ్డి,, గంజి.. దేవేందర్ రెడ్డి ,,మాజీ వార్డ్ మెంబర్ రమేష్ ,మరియు జలగం. .వెంకన్న, ,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం. కావ్య,ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని నాయకులను కోరినారు.



# ఎల్లారెడ్డిపల్లిలో మొదలైన ఉపాధి హామీ పనులు



### సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు

వెంకటాపూర్(రామప్ప) మే 2 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఎట్టకేలకు ఉపాధి హామీ పనులు తిరిగి మళ్లీ మొదలయ్యాయి. పనుల్లో భాగంగా ఎల్లారెడ్డిపల్లి గ్రామస్థులకు గ్రామంలోని వివిధ పరిసరాల్లో ఉపాధి పనులు చేపట్టాల్సి ఉండగా అధికారులు అందుకు విరుద్ధంగా వెంకటాపూర్ గ్రామంలోని ఓ చెరువు వద్ద పని కల్పించారు. ఈ క్రమంలో ఎల్లారెడ్డిపల్లి గ్రామస్థులు ఉపాధి హామీ పథకం లో పనికి వెళ్లేందుకు కొంతమేర ఇబ్బందులు పడ్డారు.దీంతో ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వీరబోయిన మధుకర్ యాదవ్ బుధవారం మంత్రి సీతక్క ను బుధవారం ములుగు లో కలిసి ఉపాధి హామీ పని విషయాన్ని వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క ఫీల్ అసిస్టెంట్ కి ఫోన్ చేసి ఎల్లారెడ్డిపల్లి గ్రామస్థులకు వారి ఊరిలోనే ఉపాధి హామీ పనులు చేపట్టాలని చూసించారు. కాగా, మంత్రి ఆదేశాల మేరకు అధికారులు గురువారం ఎల్లారెడ్డిపల్లి లోనే ఉపాధి హామీ పనులు చెప్పట్టారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపల్లి గ్రామస్థులు మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# పేదల కోసం' మన ఆపద్బాంధవులు ఫౌండేషన్



### నాలుగేళ్లుగా కొనసాగుతున్న సేవలు

### నాలుగువేల కుటుంబాలకు ఆసరా

### ఫౌండేషన్ ప్రతినిధి కర్ణకంటి రాంమూర్తి

గీసుగొండ మే2 ( మేజర్ న్యూస్ సూర్య ): మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ 4వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జీవనోపాధి కల్పన కార్యక్రమం గత నాలుగేళ్లుగా 40లక్షల రూపాయలతో 4000 కుటుంబాలకు బియ్యం ,14రకాల నిత్యావసర సరుకులను ' మన ఆపద్బాంధవులు ఫౌండేషన్' పంపిణీ చేస్తుంది.సంస్థ 4వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని మనుగొండ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు అనాథలు ఎర్రల స్వప్న, ఏలేంద్ర, శ్రీను లకు జీవనోపాధి కల్పన కార్యక్రమం కింద కుట్టు మిషన్ మరియు నెలకు సరిపడా 25జుజ బియ్యం 14రకాల నిత్యావసర వస్తువులు ,నూతన వస్త్రాలను 'మన ఆపద్బాంధవులు ఫౌండేషన్' ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి – రజిత దంపతులు అందచేశారు.కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ రమ– రాజు దంపతులు, స్థానిక నాయకులు మాదాసి పద్మ– రాంబాబు దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి కర్ణకంటి రాంమూర్తి మాట్లాడుతూ మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ 4వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జబ్బు వెంకటేష్ గారి ఆదేశానుసారం, 950 సైన్యం తరుపున మనుగొండ గ్రామానికి చెందిన నిరుపేద అనాథలకు జీవనోపాధి కల్పన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా,.... పదర మండల కేంద్రానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ డ్యాగా అరవింద్ ఆర్థిక సౌజన్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.వారికి ఫౌండేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

**అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ రావాలి**

**కాంగ్రెస్ కు పోలైన ఓట్ల పర్సంటేజ్ ప్రకారం నిధులు కేటాయిస్తా**

**ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు భారీ మెజారిటీ ఇవ్వాలి**

**దేవుడి పేరుతో బిజెపి ఓట్ల రాజకీయం చేస్తుంది**

**పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిక**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



గీసుగొండ మే2 (మేజర్ న్యూస్ సూర్య ): మండలంలోని ఎలుకుర్తి హావేలి, ఆరేపల్లి గ్రామాల్లో ఎంపీ ఎన్నికల్లో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఇచ్చిన మెజార్టీ కంటే ఈ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కావ్యకు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. బి.ఆర్.ఎస్ పార్టీ నుండి 12 మంది ఎంపీలు గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూల్పోతుందని కేసీఆర్ అనడం విడ్డురంగా ఉందని, ఇంకా వారికి బుద్ధి రాలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడిన 100 రోజుల్లో ఉచిత బస్సు ప్రయాణం, జీరో బిల్లు ,500 కే గ్యాస్ సిలిండర్ చేశామని , 5 నుండి 10 లక్షల వరకు వరకు ఆరోగ్యశ్రీ పెంచామని అన్నారు.భద్రాచలంలో ఇల్లు లేని వారికి ఇల్లు ఇచ్చామని ,పరకాల కు 3500 ఇండ్లు మంజూరయ్యాయని,13న జరగనున్న ఎంపీ ఎన్నికల్లో కావ్యకు ఎక్కువ ఓట్లు వేసి మెజార్టీ ఇస్తే అదనంగా మరొక వెయ్యి నుంచి రెండు వేల ఇండ్లు మంజూరు చేపిస్తానని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. చేసిన కొద్ది రుణమాఫీ విడతలవారిగా చేశారని పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోపు 100% రుణమాఫీ చేస్తుందని పేర్కొన్నారు.16 వేలకోట్లు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పు చేసి పుట్టబోయే బిడ్డకు సైతం రెండు లక్షల భారం పడేలా బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు.రానున్న ఐదు సంవత్సరాల లోపల అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వంద శాతం ఇల్లు ఇస్తామని అన్నారు. బి.ఆర్.ఎస్ కు ఓటు వేస్తే మీకు మీరే మోసం చేసుకున్నట్టవుతుందని ఆరోపించారు. ఎక్కువ ఓట్లు తీసుకొస్తే ఎక్కువ నిధులు ఇస్తానని, ఓట్ల పర్సంటేజ్ ప్రకారమే నిధులు ఇస్తానని రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.బిజెపి రాముడు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని, యువత గమనించాలని తెలిపారు .ఎలక్షన్ల కోడ్ ఉన్నందున ప్రస్తుత సమస్యలు జూన్ 3 తర్వాత ప్రాధాన్యత ప్రకారం పనులు పూర్తి చేస్తానని అన్నారు ఏ పార్టీ వారికైనా తాను న్యాయం చేస్తానని వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని అన్నారుకార్యక్రమంలో ఎంపీపీ బీమగాని సౌజన్య, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

---

### కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే

# ఉపాధి కూలీలకు రు.400

## ఎన్నికల ప్రచారంలో దుద్దిళ్ల శ్రీనుబాబు



కాటారం, మే 02, మేజర్ సూర్య న్యూస్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి గురువారం ప్రచార నిర్వహించారు. మండల కేంద్రంలో గురువారం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్ద పెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. ఎన్నికల కోడ్ తర్వాత రు. రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందన్నారు. సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ్ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీసం మద్దతు ధర, ప్రతి పేద కుటుంబ మహిళకు సంవత్సరం రు. లక్ష, ఆరోగ్య భీమా



రు.25 లక్షలు, యువతకు రు.30 లక్షలు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, విజయా రెడ్డి, కడారి విక్రమ్, చీమల రాజు, కొట్టే శ్రీహరి, అయిత లక్ష్మణ్ రెడ్డి, మొగిలి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## సీతారాం నాయక్‌ను గెలిపించాలి

### దుగ్గొండిలో బీజేపీ నాయకుల పర్యటన

దుగ్గొండి / నర్సంపేట : మే 2 మేజర్ న్యూస్: (సూర్య ):దేశాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసిన కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వానికే ఓటు వేయాలని బీజేపీ యువ నాయకులు డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీత రాం నాయక్ గెలుపు కోసం మండలలోని ముద్దనూరు,మైసంపల్లి గుడ్డేలుగులపల్లి, స్వామిరావు పల్లి లతో పాటు వివిధ గ్రామాలలో జరిగిన ప్రచారం లో రాణా మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలందరూ ప్రాణ భయంతో అల్లాడిపోతుంటే వ్యాక్సిన్ ను కనిపెట్టి దేశంలో అందరికీ ఉచిత వ్యాక్సినేషన్ అందించిన ఘనత మోదీ దని, ఉచిత రేషన్,మహిళల ఆత్మ గౌరవం నిలబెట్టడం కోసం ఇంటింటికి మరుగుదొడ్లు,ఇంటింటికి ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ల ను అందించడం జరిగిందని,రాబోవు ఎన్నికల్లో ప్రొ: సీతారాం నాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా స్వామిరావుపల్లిలో వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలోకి 50 కుటుంబాలను కండువా కప్పి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధానకార్యదర్శి రేసు శ్రీనివాస్ దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజు, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,యువమోర్చా నియోజకవర్గ ఇన్చార్జ్ కొంకీస విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, ఆముదాల రమేష్,ఈర సందీప్, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో పిఓలు, ఏపీఓలా విధులు కీలకం

## జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా



భూపాలపల్లి రూరల్ మే 2 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల లో ఓటర్లు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవడంలో పి.ఓలు, ఏపీఓల విధులు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల , మాంటి సోరీ ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయవలసిన పిఓ, ఏపీఓల విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగానికి, బాలెట్, కంట్రోల్ యూనిట్, వివిపాట్ అనుసంధానంపై చేపట్టాల్సిన చర్యలును పి.పి.టి. ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో పాటించాల్సిన జాగ్రత్తలు విషయంలో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా అవగాహన కలిగి ఉండాన్నారు. ఓటరు వివరాలు నమోదు చేసే 17ఏ, టెండర్ ఓటు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ డిక్లరేషన్ వంటి ఫార్మాట్లు నింపుటలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఓటు హక్కు విజియోగించుకున్న పురుషులు, మహిళల సంఖ్యను రిపోర్టుల్లో నమోదు చేయాలని, అలాగే ప్రతి 2 గంటలకు ఇచ్చే రిపోర్టులో తెలియ చేయాలని అన్నారు.మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, సి.ఆర్.సి చేయడం మర్చిపోతే, కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని అందువల్ల తప్పనిసరిగా సి.ఆర్.సి జరిగేలా చూడాలన్నారు. వరంగల్ పార్లమెంటు స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అందువల్ల మూడు బాలేట్ యూనిట్లు వినియోగించాల్సి ఉన్నట్లు తెలిపారు. బాలేట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ అనుసంధానంపై మాస్టర్ ట్రైనర్లు సూచించిన విధంగా స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పిఓ, ఓపిఓ విధులపై తెలుగు, ఇంగ్లీష్ లో తయారు చేసిన కరదీపికలను పూర్తిగా చదవాలని, అపుడు పోలింగ్ ప్రక్రియ, ఫారాలు నింపుటలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 3వ తేదీన ఓపిఓలకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి ఉదయం 10 గంటల వరకు శిక్షణా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సిబ్బంది మేనేజ్మెంట్ అధికారులు శామ్యూల్, అవినాష్, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డిఓ మంగిలాల్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ సెల్ కన్వీనర్ గద్దె అనిల్ కుమార్



స్టేషన్ ఘనపూర్, మే2,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ గా మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన అడ్వకేట్ గద్దె అనిల్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర గురువారం నియామక పత్రాన్ని అనిల్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీకార్యకలాపాల్లో పాల్గొంటూ అందరి సమన్వయంతో పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ఇందిరకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటికి ఐదు గ్యారెంటీల కార్డులు



గీసుగొండ మే2( మేజర్ న్యూస్ సూర్య )గీసుగొండ మండల కేంద్రంలో గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు దౌడు ప్రవీణ్ కుమార్, దౌడు భరత్ ఎంపీటీసీ కొమల,ఆధ్వర్యంలో 5 గ్యారంటీ ల కార్డులు ఇంటింటికి అందచేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో కె. రాజు, రవి, నాగరాజు కర్ణాకార్ ,విజయ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పాలి

### గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు

కాటారం, మే 02, మేజర్ సూర్య న్యూస్: బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. కాటారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు పాల్గొని మాట్లాడారు బిజెపి 10 సంవత్సరాల పాలనలో ప్రజాధనం కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిందని విమర్శించారు. యువకులకు ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలని గాలికి వదిలేసి యువకుల్ని ఉన్మాదులుగా మార్చడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతులు మోసం చేసిందని, ఢిల్లీలో రైతులు చేస్తున్న నిరసనలను ధర్నాలను తుపాకీ గుండ్లతో ఆపేసి కుట్రలు పన్నారు అని అన్నారు. కార్మికులను, మహిళలను, వ్యవసాయ కూలీలను, పత్రిక స్వేచ్ఛను కూడా కాలరా స్తుందని విమర్శించారు. బిజెపి మళ్లి గెలిస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఉందని ఆరోపించారు. దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్న దేశ ఆర్థిక వ్యవస్థ బలపడాలన్న సామాజిక లౌకిత్వాన్ని ముందుకు తీసుకుపోవాలంటే బిజెపికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని ఇండియా కూటమి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి చేసిన మోసాలను కరపత్ర రూపంలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సిపిఐ పార్టీ భావించిందని తెలిపారు. బిజెపి పాలన వద్దు ప్రజాస్వామ్యం ముద్దు అనే నినాదంతో ముందుకు వచ్చి యువకులు, మహిళలు, కార్మికులు, రైతులు, శ్రామికులు, వ్యవసాయ కూలీలు ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోలం రాజేందర్, కాటార మండల కార్యదర్శి ఆత్మకూరు శ్రీకాంత్, పోలం చిన్న రాజేందర్, జాడి మల్లేశ్వరి, తరుణ్, సాగర్, స్మరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి సప్లిమెంటరీ కొరకు విద్యార్థులు సిద్ధం కావాలి

### విద్యాశాఖ అధికారి ఎన్.రామ్ కుమార్

భూపాలపల్లి రూరల్ మే 2 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదవ సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని , సప్లిమెంటరీ పరీక్ష ఫీజు కు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 16వ తేదీలోగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చెల్లించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . 50 రూపాయల అపరాధ రుసుముతో జూన్ 1వ తేదీలోగా చెల్లించవచ్చని తెలియజేశారు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ మూడవ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించబడతాయని ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు వారి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరు కావాల్సిందిగా వారు తెలియజేశారు.విద్యార్థులు రీ వెరిఫికేషన్ చేయదలుచుకున్నచో 1000 రూపాయలు చలానా కట్టి సంబంధిత మెమో హాల్ టికెట్ జతచేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతకంతో కూడిన అప్లికేషన్ ఫామ్ ను, అ4 సైజు ఎన్వలప్ కవర్లో దానిపై విద్యార్థి అడ్రస్సు , మరో కవర్ పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధించిన అడ్రస్సును రాసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈనెల 15వ తేదీ లోపు ఇవ్వవలసిందిగా వారు తెలిపారు. విద్యార్థులు రీ కౌంటింగ్ కొరకు 500 రూపాయల చలానా తీసి సంబంధిత ప్రొఫార్మా నింపి వారి పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకంతో డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ చాపల్ రోడ్డు గన్ ఫౌండ్రి నాంపల్లి హైదరాబాదులో 15వ తేదీలోగా సమర్పించవలసిందిగా వారు తెలిపారు పూర్తి వివరాల కొరకు www.bse.telangana.gov.in సందర్శించాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.రామ్ కుమార్ తెలిపారు.

# నిరుద్యోగులను మోసం చేసిన మోడీ

### కావ్యను అధిక మెజారితో గెలిపించాలి

### రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయాలి

### దేశంలో పేదరికాన్ని పెంచిన మోడీ

### ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ

స్టేషన్ ఘనపూర్, మే2,మేజర్ న్యూస్(సూర్య): ఇప్పుడు జరుగుతున్న ప్లామెంటు ఎన్నికలు 10 సంవత్సరాల మోడీ పాలనలో అమలు పరిచిన విధానాలు,దేశంలో ఏర్పడ్డ దుష్పరిణామాలను ప్రజల ముందుపెట్టాలి కాబట్టి తెలంగాణ ప్రజాసఘాలు ముందుకు వచ్చి మాట్లాడవల్సిన అవసరం ఏర్పడ్డదని ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్ ,ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు.గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ పది సంవత్సరాల కాలంలో ఇతర అంశాల కంటే ఎక్కువ ఆర్థిక,సామాజిక అంశాలను ప్రజల ముందు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మతాలు, కులాలు,ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో మోడీ తీసుకున్న నిర్ణయాల ప్రభావం ఎలావుంది అనేది అసలు చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.ఇపుడు మనం గమనిస్తే మోడీ వల్ల దేశంలో అదాని, అంబానీ వంటి 162 మంది బిలినియర్స్ ఎదిగిపోయాన్నారు. 42 శాతం సంపదను వారి వశం చేసుకున్నారన్నారు.దేశ సంవత్సర ఆదాయంలో 25 శాతం ఈ 162 మంది తీసుకుంటున్నారన్నారు.10 మంది 74 శాతం తీసుకుంటున్నారని పేర్కోన్నారు.కింది స్థాయి ప్రజలకు అసలు శాతమే లేకుండా పోయింది.ధనవంతులు మరింత ధనవంతులయ్యారు. పేదవారు మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడ్డారన్నారు.ఇవి తిరోగమన ఆర్థిక విధానాలంటారని ఎదుగుతున్న వారిని కిందికి లాక్కరావడమన్నారు. ప్రపంచం లో మన దేశంలో అత్యధిక నిరుద్యోగిత పెరిగిపోయిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ ఎన్నికల ముందు వాగ్దానం చేయడం జరిగిందనిఆ లెక్కన చూస్తే 20 కోట్ల ఉద్యోగాలు రావాలి కానీ ఆయన మినిస్ట్రీలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి అవి ఇప్పటి వరకు నింపలేదని విమర్శించారు. బీసీలకు 27 శాతం రిజర్వేషన్లలో అర్హత లేకుండా చేసి 9 శాతం కూడా అమలు కాకుండా చేయడం జరిగిందన్నారు.ఆదేవిధంగా ఇవాళ రాహుల్ గాంధీ కుల



గణన చేస్తాని అంటే మోడీ ఎందుకు మాట్లాడం లేదని అన్నారు.10 సంవత్సరాలకు ఒక్కసారి జనాభా లెక్కలు చేయడం అనేది మన ప్రజాస్వామ్య దేశంలో ఉంది.2021 సాధారణ జనాభా లెక్కలు జరగాలి కరోన అడ్డం వచ్చిందని 22,23,లో ఏమి చేశారని జనాభా లెక్కలు చేస్తే వారి వాటా అడుగుతారని చేయలేదని ఆరోపించారు.విద్యను ఉమ్మడి జాబితాలను తీసుకువచ్చారని కార్పోరేట్ వ్యవస్థను పెంచి పోషించడం వల్ల కోట్ల మధ్య పేద విద్యార్థుల కార్పిరేట్ విద్యాలయాల్లో చదువలేక చదువుకు దూరమవుతున్నారని పేర్కోన్నారు.80 కోట్ల మందికి రేషన్ బియ్యం ఇస్తున్నామని చెప్పుకుంటున్న మోడీ 140 కోట్ల మంది ఉన్నదేశంలో 80 కోట్లమంది పేదవారు ఉన్నారని ధనవంతమైన దేశం ఎలా అవుతుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం మారినట్లు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కావున స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో 15 ఎంపీ స్థానాలు గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో కె యు జాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.మంద వీరస్వామి,అడ్వకెట్ జాక్ అధ్యక్షుడు రాచకొండ ప్రవీణ్,జ్యోతి రావు పూలే,సావిత్రి బాయి పూలే రాష్ట్ర అధ్యక్షుడు సంగాని మల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ మాట్లాడితే అబద్ధాలు తప్ప నిజాలు ఉండవు

### ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్, రూరల్, మే2,మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్యే డా,భూక్యా మురళి నాయక్ క్యాంప్ ఆఫీస్ లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రచారం నిమిత్తం మహబూబాబాద్ కు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎప్పుడు చూసినా నోటీ నుండి అన్ని అబద్ధాలే వస్తాయని ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గాని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సైనికులు గాని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మహబూబాబాద్ జిల్లాను తీసేస్తా అని చెప్పి ఏడ కూడా ప్రచారం చేయలేదు.అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనే దుష్ప్రచారం చేసే కేసిఆర్ నోరు అదుపు పెట్టుకోనీ మాట్లాడితే మంచిది అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చే ఆదరణ చూడలేక, ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పైన బురద ,చల్లడానికి నీతిమాలిన రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.. కెసిఆర్ పై ఎమ్మెల్యే డా,,మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించినా కార్యక్రమంలోడీసీసీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి టి పిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్అర్బన్ అధ్యక్షలు ఘణపురపు అంజయ్యా మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవ పెద్దిరమేశ్ చందర్ రెడ్డి.టి పిసిసి మెంబర్ దాస్రు నాయక్ వార్డ్ కౌన్సిలర్ పోతురాజు, ఎస్ టి సెల్ అధ్యక్షులు బోడ రవి, మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాలు అభివృద్ధి

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మురళి నాయక్

### కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కామినేని సురేష్ ఆధ్వర్యంలో



ఇనుగుర్తి మే 2 మేజర్ న్యూస్( సూర్య): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ శాసనసభ్యు లు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని చిన్నముప్పారం ఎన్నికల ప్రచార సభ లో గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కూలీలతో మాట్లాడారు. బిజెపి బిఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా బలరాం నాయక్ గెలుపును కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకోలేరు అని అన్నారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం కోసం మనమంతా చేతి గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఒక్కో కూలీకి రోజుకు రూ.400 వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళా అకౌంట్లో ఏటా లక్ష రూపాయల చొప్పున జమ చేస్తామన్నారు.అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. ఎలక్షన్ల అనంతరం చిన్న ముప్పారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. లింగమంతుల గుడి వద్దకు రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామానికి నిలిపివేసిన బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరిస్తామన్నారు. దీంతో గ్రామస్తులు బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కదిర జగన్ గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కామినేని సురేష్,నాయకులు సత్యపాల్ రెడ్డి, బైరు అశోక్ గౌడ్,కాలేరు శివాజీ,పిట్టల నరేష్, ఒర్రె కవిత,నరసింహ,హనుమండ్ల జగన్,యాకంభ్రం,నారాయణ,నర్ర రాజు,లింగయ్య,నర్ర శ్రీను,అనిల్,ఉమేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజయ్య ఒళ్ళు దగ్గరపెట్టుకుని మాట్లాడు

స్టేషన్ ఘనపూర్, మే2,మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మెల్యేకడియం శ్రీహరి పై వరంగల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కడియం కావ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఒళ్ళు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బెలిదె వెంకన్న హెచ్చరించారు.గురువారం స్టేష ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి మచ్చలేని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కరోన సమయంలో కడియం ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సేవకార్యక్రమాలు చేసిన తెల్లకాగితం లాంటి కావ్యను విమర్శించే అర్హత రాజయ్యకు లేదన్నారు.బుధవారం ఆయన మండలంలోని అన్ని గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం పెడితే గ్రామగ్రామాన పట్టుమని పది మంది కూడా రాలేదని అయినకూడా సంస్కారం లేని మాటలు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు.కావ్య కరోన సమయంలో కడియం ఫౌండేషన్ ద్వారా అనేక మందికి సహకరమందించారని పేర్కొన్నారు. టీపీసీసీప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర,ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బూతు కమిటీలు వేసి ప్రచారం జోరుగా చేస్తున్నామన్నారు.అందరం కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నామని కావ్య గెలుపు ఖాయమని నియోజవర్గ ప్రజలు కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఆమె గెలిస్తే రానున్న రోజుల్లో వరంగల్ ను అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాని అభివృద్ధి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,జిల్లా నాయకులు ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,కొలిపాక సతీష్,అంబటి కిషన్ రాజు,కుందూరు శ్రీనివాస్ రెడ్డి,గట్టు రమేష్,జీడీ రామచంద్రం,జీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తొగరు చెన్నారెడ్డి, చేతనలను పరామర్శించిన కవిత



చెన్నారావుపేట మే 2 (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ మండల నాయకులు, చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, ఆయన అక్క చేతనలను మహబూబాబాద్ తాజా మాజీ ఎంపీ, బిఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత పరామర్శించారు. జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి, చేతనల తల్లి విజయ (56) రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందింది. మృతురాలి కూతురు చేతన మాలోతు కవిత చిన్ననాటి స్నేహితురాలు కావడంతో విషయం తెలుసుకొని జల్లి గ్రామానికి గురువారం చేరుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన చెన్నారెడ్డిని, చిన్ననాటి స్నేహితురాలు చేతనలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ, నూనె భాస్కర్, మేర్గు బాబు, మూడు రమేష్, పవన్, మహమ్మద్ సుభాన్, ఐత తిరుపతి, బరిగెల రవీందర్, రాధారపు వీరస్వామి, ఆకులపెళ్లి అజయ్, ఓరుగంటి అనిల్ కుమార్, మహమ్మద్ ఆసిఫ్, యాట శరత్, తదితరులు ఉన్నారు.



# దేశంలో బీజేపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తుంది

### బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తా అంటున్నారు
### హక్కులను కాపాడుకోవడంలో న్యాయవాదుల పాత్ర కీలకం
### న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
### వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ టౌన్, మే2, మేజర్ న్యూస్ : దేశంలో బిజెపి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తుంది అని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు.హన్మకొండ నయింనగర్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ న్యాయవాదుల పరిచయ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఈడీ, సిబిఐ, ఐటీ వంటి సంస్థలను అడ్డుపెట్టుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారు. తను మనుషులకు మాత్రమే




డాక్టర్ ను కానీ న్యాయవాదులు రాజ్యాంగానికి డాక్టర్లు అని అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న ప్రధాని మోడీని మరోసారి అధికారం ఇస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచన చేయాలి అన్నారు.మన హక్కులను మనం కాపాడుకోవాలి.ఈ ఎన్నికలు సెక్యులరిజానికి.... మోనార్కీజానికి జరుగుతున్న ఎన్నికలు మోడీ దుర్మార్గపు పాలనను అంతం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాలి అని సూచించారు.భవిష్యత్ తరాలకు స్వేచ్ఛ వాతావరణాన్ని అందించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి, రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అన్నారు.న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా అని తెలిపారు.మే 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్, ఏఐసిసి లీగల్ సెల్ కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్స్ మహాత్మా, జగన్మోహన్ రెడ్డి, వరంగల్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముదశిర్, హన్మకొండ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ లడే శ్రీనివాస్, బార్ కౌన్సిల్ మెంబర్ బైరపాక జయాకర్, నీలం శ్రీధర్ రావు, రావుల శ్రీనివాస్ రెడ్డి, తోట రాజ్ కుమార్ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జ్ పౌరసంబంధాల అధికారిగా ప్రేమలత



మహబూబాబాద్ టౌన్ ,మే 02, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ జిల్లా పౌరసంబంధాల అధికారిగా భాద్యతలు చేపట్టిన బి.ప్రేమలత జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



గణపురం మే 02 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం తోటి స్నేహితులు రామకృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో స్నేహితులు పుప్పాల దీపక్ పటేల్ శశిధర్, ఇమ్మడి సునీల్,లింగంపల్లి చందర్ రావు, అనుముల మల్లయ్య, సంధ్య, లావణ్య విడిదినేని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత ఆశయాల సాధనకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు
### అవార్డులు ప్రదానం చేసిన జిల్లా కలెక్టర్

ములుగు, సూర్య ప్రతినిధి మే 2 (మేజర్ న్యూస్): విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023 – 24 పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని ఈ దశలోనే విద్యార్థులు తమ ఉన్నత జీవిత ఆశయాలను ఎంచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి దేశాన్ని ముందుకు నడిపించే మేధోసంపత్తిగా ఉండాలని, విద్యార్థులు ఉన్నత ప్రతిభను కనబరిచి వారి తల్లిదండ్రుల పేరును, ఉపాధ్యాయుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఇంటర్మీడియెట్ ఫలితాలలో ములుగు జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా విద్యార్థిని, విద్యార్దులు భవిష్యత్తులో ఇదే జిల్లాలో ఒక కలెక్టర్ గా, ఎస్పీగా ఉన్నత అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్రంలో రెండవ ర్యాంక్ సాధించిన టిఎస్ఆర్ జెసి కి చెందిన పి.చరణ్ తేజ , రెండవ



సంవత్సరం ఫలితాలలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిన ఆకుల ఆకాశ్ , వీరితో పాటు ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులను , పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో 10/10 ఉత్తీర్ణత సాధించిన 11 మంది పదవ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రం, మెమోంటో ప్రదానం చేసి శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యాపల్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఈఓ పాణిని, జిల్లా మైనారిటీ అధికారిని ప్రేమలత, ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి



## జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి మే 2 (మేజర్ న్యూస్): జిల్లాకు కొత్తగా వచ్చిన 200 బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ పి శ్రీజ లతో కలిసి జిల్లాకు కొత్తగా వచ్చిన 200 బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ములుగు అసెంబ్లీ సెగ్మెంట్, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 2 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, 200 బ్యాలెట్ యూనిట్లు కొత్తగా వచ్చాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి సంప్లమెటరీ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిని మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తిన కూడా ఓటింగ్ కు అంతరాయం ఏర్పడకూడదనే ఉద్దేశ్యంతో అదనపు బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరుగుతోందని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్ లో వున్న బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల, వివి పాట్ లు, ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా చేపట్టినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యాపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, తహసిల్దార్ రవీందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# లోక సభ ఎన్నికల పోలింగ్ సమయం పొడిగించిన ఈసీ

### జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ టౌన్ ,మే 02, మేజర్ న్యూస్ (సూర్య): లోక్ సభ ఎన్నికల పోలింగ్ సమయాన్ని మరో గంట పాటు పొడిగిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఉత్త ర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ సింగ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 13 న జరగనున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా (16) మహబూబాబాద్ పార్లమెంట్ లోని అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో డోర్నకల్ , మహబూబాబాద్, నర్సంపేట నియోజక వర్గాలలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి(ఈసీ)ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. గత ఎన్నికల నియమావళి ప్రకారం ఉదయం 7 నుండి 5 గంటల వరకు కొనసాగిన ఎన్నికల ప్రక్రియను వేసవి ఎండ తీవ్రత ఉన్న నేపథ్యంలో ఒక్క గంట సమయాన్ని పెంచారని, ఈ అవకాశాన్ని నియోజక వర్గ ఓటర్లు వినియోగించుకోవలసిందుగా జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

**సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్**

**అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి**


**వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలి**

**పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలి**

**డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు**

**సివిజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి**

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్**




ములుగు, సూర్యప్రతినిధి మే 2 (మేజర్ న్యూస్): లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా ములుగు జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం హాలు నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ఎస్పి శబరిష్, ఐటిడిఏ పిఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్ సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని,



హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 55 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి, డిఎస్పి రవిందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కవితను గెలిపిద్దాం కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం

### బాధిత కుటుంబాలకు పరామర్శ

### గూలాబి గూటికి చేరిన బిజేవై ఎం అద్యక్షుడు

### మాజీ మంత్రి రెడ్యానాయక్

కురవి మే 2 మేజర్ న్యూస్ (సూర్య): అబద్దపు హామీలతో, ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని డోర్నకల్ మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పిలుపునిచ్చారు. గురువారం కురవిమండల పరిధిలోని ఎలుకచెట్టు తండా, చీమల తండా,చంధ్య తండా,తట్టుపల్లి,కాకులబోడు తండా, కొత్తూరు సి,అయ్యగారిపల్లి,లింగ్యా తండా కె,తులుష్యా తండా,కురవి, జగ్యా తండా,మొగిలిచెర్ల గ్రామాల్లో మానుకోట పార్లమెంటు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాళోత్ కవిత గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ రైతుబందు , ఋణమాఫీ చేయని, పెన్షన్లు రూ.4వేలు, తులం బంగారం రైతులు పండించిన పంటకు క్వింటాకు రూ.500బోనస్ తదితర హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ కి ఓటువేసేదే లేదని తేల్చి చెప్పాలని సూచించారు. అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.బిజేవైఎం కురవి మండల అధ్యక్షులు గుండ గాని సురేష్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య,యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ ,మాజీ ఎంపిపి రామచంద్రయ్య, ఎంపిటిసి చల్లగుండ్ల గణేష్,మేక నాగిరెడ్డి, నూతక్కి సాంబశివరావు, నూతక్కి నరసింహారావు,మట్ట చిన్న సైదులు,సంగెం భరత్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

మహబూబాబాద్ టౌన్ ,మే 02, మేజర్ న్యూస్ (సూర్య):లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, మహబూబాబాద్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అద్వైత కుమార్ సింగ్, ప్రధాన పరిశీలకులు రచిత్ రాజ్, వ్యయ పరిశీలకులు రమకాంత దృపాటి ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు సహాయ రిటర్నింగ్ అధికారి యం. డేవిడ్ లతో కలిసి పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మధ్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు.సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని తెలిపారు.





# తొగరు విజయకు కన్నీటి వీడ్కోలు...!

### జల్లిలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

### అంతిమయాత్రలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### నివాళులర్పించిన బిఎస్పీ జిల్లా అధ్యక్షులు గుండాల మదన్ కుమార్

చెన్నారావుపేట మే 2 (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గీయ తొగరు గోవర్ధన్ రెడ్డి సతీమణి, చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల నాయకులు జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి తల్లి విజయ(56)కు గ్రామస్తులు, బంధువులు, కుటుంబ సభ్యులు, పలు పార్టీల నాయకులు, పలువురు కన్నీటి వీడ్కోలు పలికారు. మంగళవారం తెల్లవారుజామున అమీనాబాద్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో తొగరు విజయ మృతి చెందగా ఆమె కుమారుడు చెన్నారెడ్డికి తీవ్ర గాయాలైన విషయం అందరికీ తెలిసిందే. విజయ కూతురు చేతన అమెరికాలో ఉండడంతో ఆమె బుధవారం రాత్రి జల్లి గ్రామానికి చేరుకుంది. గురువారం ఉదయం తొగరు విజయ అంత్యక్రియలను అశ్రు నయనాల మధ్య నిర్వహించారు. డప్పు చప్పుల్ల నడుమ బాణాసంచా పేలుస్తూ అంతిమ యాత్రను కొనసాగించారు. ఈ అంతిమయాత్రలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పాల్గొన్నారు. తొగరు చెన్నారెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి గుండాల మదన్ కుమార్ తొగరు విజయ మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం తొగరు విజయ వ్యవసాయ క్షేత్రంలో



తల కొరివి పట్టిన కుమారుడు చెన్నారెడ్డి ఆమె చితికి నిప్పంటించాడు. మృతురాలి కుమారుడు చెన్నారెడ్డి, కుమార్తె చేతనలు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, నర్సంపేట



పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తిని సాంబయ్య గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమిరుద్దీన్, చెన్నారావుపేట సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, పులిశేరు రాజేందర్, బాదావత్ బాలునాయక్, అంబాల రవి, జక్క వెంకటేశ్వర్లు, నూనె భాస్కర్, మహమ్మద్ సుభాన్, నూనె స్వామి, రాధారపు వీరస్వామి, యాట శ్రీను, మంద శంకర్, వంగపండ్ల పెద్దరాజు, వంగపండ్ల చిన్నరాజు, జక్క రవి, ఆకులపెళ్లి అజయ్, ఓరుగంటి అనిల్ కుమార్, మహమ్మద్ ఆసిఫ్, యాట శరత్, పిల్లల వీరన్న, మంద శ్రీకాంత్, తొగరు కుమార్, బుచ్చిరెడ్డి, పలు గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు